# ముమ్మరంగా బీఆర్ఎస్ ప్రచారం..

**అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని గెలిపిస్తేనే మరింత అభివృద్ధి ..అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి..**

కాప్రా, అక్టోబర్ 17: ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. నాయకులు ఇంటింటికి తిరుగుతూ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి ఓటువేసి గెలిపించాలని కోరుతున్నారు. ఇందులో భాగంగా మంగళవారం కాప్రా డివిజన్ పరిధిలోని సాయిబాబానగర్, సాయిరాంనగర్ కాలనీల్లో బీఆర్ఎస్ శ్రేణులు ఎన్నికల ప్రచారం చేపట్టారు. స్థానిక కార్పొరేటర్ స్వర్ణరాజు, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, బైరి నవీన్‌గౌడ్ ఆధ్వర్యంలో డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నేతలు బృందా లుగా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఇంటిలోని వారినందరిని పలుకరిస్తూ బీఆర్ఎస్ కరపత్రాలను పంచుతూ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ గెలిస్తేనే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతాయని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గిల్బర్ట్, ఎన్.మహేశ్, కొండల్‌గౌడ్, బంక వెంకటేశ్, సోమ్‌నాథ్, మచ్చపాండు, వస్త్రాల వెంకటేశ్, భిక్షపతి, మల్లేశ్ వంశరాజ్, మల్లారెడ్డి, శ్రీకాంత్, పవన్, రఫీక్, ఎండీ అలీ, ఇంద్రయ్య, రాజు వంశరాజ్, గణేశ్, సురేఖ, సరోజ, సుజాత, మాధురి, ఇందిరాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

***ఉప్పల్, నాచారంలో..***

రామంతాపూర్, అక్టోబర్ 17 : ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఉప్పల్ బీరప్ప గడ్డ, చిలుకానగర్ , నాచారం డివిజన్ ఇందిరానగర్, తదితర ప్రాంతాల్లో మంగళవారం కార్పొరేటర్లు శాంతి సాయిజెన్ శేఖర్, గీతాప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బండారు లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించడం ద్వారా ఉప్పల్ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

***ఉప్పల్‌గడ్డపై గులాబీ జండా ఎగరాలి..***

ఉప్పల్ ఎమ్మెల్యే గా బండారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరుతూ మంగళవారం రామంతాపూర్ డివిజన్ లోని ఆనంద్‌నగర్, తదితర ప్రాంతాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు, ఓటర్లకు వివరించారు. ఈకార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్ననాగేశ్వరరావు, పాలకూర సరిత శ్రీకాంత్‌గౌడ్, సూరంశంకర్, చాంద్ పాషా, కొప్పు నర్సింగ్‌రావు, సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు.

***మల్లాపూర్ డివిజన్‌లో ..***

మల్లాపూర్, అక్టోబర్ 17 : ఎన్నికల ప్రచారంలో బాగంగా మల్లాపూర్ డివిజన్ పరిధిలోని బాబానగర్, పలు కాలనీల్లో ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపు కోసం కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి గడప గడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను కాలనీవాసులకు తెలియజేస్తూ.. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.




మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్‌లో కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి



కాప్రాడివిజన్, సాయిబాబానగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ స్వర్ణరాజు, బీఆర్ఎస్ నేతలు



రామంతాపూర్ డివిజన్, ఆనంద్‌నగర్‌లో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



నాచారంలో ఇంటింటా ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ శాంతి , నాయకులు



చిలుకానగర్ డివిజన్‌లో ఇంటింటా ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ గీత

## పథకాలను ప్రజలకు వివరిద్దాం..

కాప్రా/చర్లపల్లి : ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపుకోసం చర్లపల్లి డివిజన్‌లో నిర్వహించాల్సిన ప్రచార సరళిపై డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాద వ్ మంగళవారం చర్చించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రచారంలో ప్రజలకు వివరించాలని, నాయకులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా నేరుగా తననే సంప్రదించాలని, గ్రూపు రాజకీయాలకు చెక్ పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆమె పిలుపు ఇచ్చారు. ఈ సమావేశంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ నాయకులతో కార్పొరేటర్ శ్రీదేవి



బోడుప్పల్, ద్వారకానగర్‌లోని కొమురమ్మ ఆలయంలో మంగళగౌరి అలంకరణలో అమ్మవారు

## నిరుపేద విద్యార్థులకు చేయూత



రామంతాపూర్, అక్టోబర్ 17 : ఆర్థిక పరిస్థితి బాగాలేక చదువు విషయంలో ఇబ్బంది పడుతున్న కేసీఆర్‌నగర్‌కు చెందిన అమ్మ, నాన్నలు లేని ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న రాజశ్రీ , 9 వ తరగతి మధులికలకు బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ బండారు లక్ష్మారెడ్డి భరోసా ఇచ్చారు. మంగళవారం వారి ఇంటికి మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్ననాగేశ్వరావు , కార్యకర్తలు వెళ్లి స్థితిగతు లు తెలుసుకొని లక్ష్మారెడ్డికి సమాచారం అందించారు. వారు చదివినంత కాలం ఉన్నత చదువుల కోసం పీజులు కట్టే బాధ్యత మాది అని బీఎల్ఆర్‌హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోనాయకులు ఇన్‌చార్జి సాహిత్‌రెడ్డి, ముస్తాక్, పాలకూర శ్రీకాంత్‌గౌడ్, కొప్పు నర్సింగ్‌రావు, సూరంశంకర్, రవిచారి, ఆలె, రమేశ్, వెంకటేశ్ చారి, రాచంద్రచారి, నర్సింహారెడ్డి, స్వామి, బాలు, వెంకటరమణ, నందగో పాల్, తదితరులు పాల్గొన్నారు.



కాప్రా చెరువు వద్ద ఇరిగేషన్, జీహెచ్ఎంసీ అధికారులు, గ్రీన్ సైనిక్‌పురి ప్రతినిధులతో మాట్లాడుతున్న జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్‌రాస్

### అన్ని శాఖల సమన్వయంతో

## కాప్రా చెరువు సుందరీకరణ

### జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్

సిటీబ్యూరో/కాప్రా, అక్టోబర్ 17 (నమస్తే తెలంగాణ): గ్రేటర్ వ్యాప్తంగా ఉన్న చెరువుల సుందరీకరణ పనులను వివిధ శాఖల సమన్వయంతో చేపడుతున్నామని జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. ఎల్బీనగర్ జోన్ కాప్రా సర్కిల్‌లోని కాప్రా చెరువును కమిషనర్ మంగళవారం సందర్శించారు. చెరువుల అభివృద్ధి, పరిరక్షణకు జీహెచ్ఎంసీ, ఇరిగేషన్, లేక్స్, టౌన్ ప్లానింగ్, యూబీడీ, శానిటేషన్ విభాగాలు సంయుక్తంగా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. కాప్రా చెరువును స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు అభివృద్ధి పరచడం, అక్రమంగా చేపలు పట్టడం, లిక్కర్ సేవించడం, వంటి అసాంఘిక కార్యక్రమాలు అరికట్టడానికి చెరువుల వద్ద 24 గంటలు సెక్యూరిటీ, లేక్ ప్రొటెక్షన్ గ్రూపులను నియమించామన్నారు. చెరువుల సుందరీకరణలో భాగంగా వాకింగ్ ట్రాక్ ఫెన్సింగ్, అర్బన్ బయోడైవర్సిటీ ద్వారా ప్లాంటేషన్ డ్రైవ్‌ను చేపట్టామన్నారు. సీసీ కెమెరాలు, పోలీస్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామన్నారు. స్ట్రాటజిక్ నాలా డెవలప్‌మెంట్ ప్రోగ్రాం పనులను చెరువులకు అనుసంధానం చేస్తున్నామన్నారు. కాప్రా చెరువును నాలుగు సెగ్మెంట్లుగా విభజించి వేగవంతంగా పనులు పూర్తి చేస్తున్నామని తెలిపారు. శానిటేషన్ ద్వారా చెరువులో క్లీనింగ్ చేయడం జరిగిందన్నారు. సీ అండ్ డీ వేస్ట్ మెటీరియల్‌ను పూర్తిగా క్లీనింగ్ చేస్తున్నామన్నారు. సమావేశంలో జోనల్ కమిషనర్ పంకజ, డీసీ ముకుంద్, ఇరిగేషన్ ఈ ఈ నారాయణ, సీఈ లేక్స్ సురేశ్, టౌన్ ప్లానింగ్ సిటీ ప్లానర్ ప్రసాద్ పాల్గొన్నారు.



అధికారులతో చెరువు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్

## సీపెట్ ఉపాధి శిక్షణలను సద్వినియోగం చేసుకోవాలి

### ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి

చర్లపల్లి, అక్టోబర్ 17 : నిరుద్యోగ యువతి, యువకులు సీపెట్‌లో ఇస్తున్న ఉపాధి శిక్షణలను సద్వినియోగం చేసుకోవాలని ఉప్ప ల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. ఏఎస్‌రావు నగర్ డివిజన్‌కు చెందిన భవానీనగర్ నూతన కమిటీ సభ్యులు మంగళవారం ఎమ్మె ల్యే బేతి సుభాష్‌రెడ్డిని కలిసి కాలనీలోని సమస్యలను వివరించి..అమ్మవారి పూజలకు ఆహ్వానించారు. అనంతరం సీపెట్ సంస్థ ప్రతినిధి గోవింద్ ఉపాధి శిక్షణలకు సంబంధించి పోస్టర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భవానీనగర్ కాలనీ సంక్షేమ సం ఘం అధ్యక్ష, కార్యదర్శులు శేఖర్, శ్రీరాములు, ఉపాధ్యక్షుడు చిరంజీవి, పెద్ది శ్రీనివాస్‌గుప్తా, సంయుక్త కార్యదర్శులు సదాలక్ష్మి, ఓబుల్‌రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శులు శ్రీనివాస్‌గుప్తా, కోశాధికారి రామకోటేశ్వర్‌రావు, కల్చరల్ కార్యదర్శి గోవింద్, బీఆర్ఎస్ నాయ కులు జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, గరిక సుధాకర్, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మహ్మద్‌బాజీబాషా, నందికంటి శివ, కొంగల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



సీపెట్ సంస్థ ఉపాధి శిక్షణ తరగతుల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి